కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం 22 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 139, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జన్వాడ ఫామ్ హౌస్ నాది కాదు

నాకు సొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు..
లీజుకు తీసుకున్నాను
అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా: కేటీఆర్



హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో
..మిగతా 2లో



## వివేకా కేసులో గజ్జలకు బెయిల్
2

# రుణమాఫీ పావుల... మోసం వంద శాతం

### ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తవుతుందో ప్రకటించాలి

**ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు**

- నేడు రేవంత్ వ్యాఖ్యలకు నిరసన
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు
- 49 వేల కోట్ల రుణాలున్నాయని చెప్పింది మీరే కదా..
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు ధర్నాలకు కేటీఆర్ పిలుపు



**రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం కుట్రలు**

హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హవిరీ బూటకమని, రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్థసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీ పేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడిరచారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని
..మిగతా 2లో



## కాంగ్రెస్ కలెక్షన్ల కోసమే హైడ్రా ఆవిర్భావం

### జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్ ది కాదా

కేటీఆర్ అమాయక చక్రవర్తిలా మాట్లాడుతున్నారు
జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్ : బండి

**బిజెపిలోకి హరీష్ రావు వచ్చినా చేర్చుకుంటాం: బండి**

హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు.వంద గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టార్గెట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ
..మిగతా 2లో



## పారదర్శకంగా భూసేకరణ జరగాలి

### ఏ రోజుకారోజు వివరాలు అందించాలి

ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లపై ఆరా
ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సవిరీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సవిరీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజువారీగా ఏం
..మిగతా 2లో

## హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికే హైడ్రా
రాష్ట్రంలోని చెరువుల ఎఫ్‌టిఎల్ పరిధిని నిర్ణయించారా..?
జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే నిరాకరణ



2

## పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం

### పోలీస్‌స్టేషన్ల ఆధునికీకరణ, సౌకర్యాల కల్పన

ప్రతి పోలీసు స్టేషన్‌కు ఆరు సీసీ కెమెరాల ఏర్పాటు
హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడి




అమరావతి ఆగస్ట్ 21(నిఘా న్యూస్): ఏపీలో శాంతి భద్రతల పర్యవేక్షణకు గాను పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుడుతున్నామని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడిరచారు. ముఖ్యంగా పోలీస్‌స్టేషన్ల ఆధుని కీకరణ, సౌకర్యాల మెరుగు తదితర అంశా లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలత వ్యక్తం చేశారని తెలిపారు. బుధవారం హెూం శాఖపై చంద్రబాబు సవిరీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి అనితతో పాటు డీజీపీ ద్వారకా తిరుమలరావు తదితరులు
..మిగతా 2లో

## రవాణా శాఖ పేరును... లంచాల శాఖగా మార్చండి!

### నేరుగా వెళితే ఏ పని అవ్వడం లేదు





- బ్రోకర్ల ద్వారా వెళ్తేనే పనులు అవుతున్నాయి
- ఇసుక లారీల మాఫియా కను సన్నల్లో రవాణా శాఖ
- చెక్ పోస్టులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు
- పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం, కలెక్షన్లకే ప్రాధాన్యత
- సీఎం రేవంత్ రవాణా శాఖపై దృష్టి సారించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 21 (నిఘా న్యూస్) రాష్ట్ర రవాణా శాఖలో బ్రోకర్లు రాజ్యమేలుతున్నారు. ప్రభుత్వానికి రాబడి తేవడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న శాఖను అవినీతి జలగలు పట్టి పీడిస్తున్నాయి. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు తీవ్ర కసరత్తు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖపై దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. రవాణా శాఖలో ఎంతటి నిజాయితీ అధికారులు వచ్చినా, అవినీతి జలగలు రోజు రోజుకు మరింత బలపడుతున్నాయే తప్ప ఒక్క అడుగైనా వెనక వేయకపోవడం విచారకరం. సగటు జీవి నిజాయితీగా తమ వాహనాల ఫిట్నెస్, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లేదా లైసెన్సులు పొందేందుకు కార్యాలయానికి వెళ్తే సవాలక్ష తప్పులు చూపించి వెనక్కి తిప్పి పంపే అధికారులు, బ్రోకర్లకు కమిషన్ ఇచ్చి వారి ద్వారా ఫైలు పంపితే తక్షణమే ఆమోదం పొంది బయటకు రావడం అవినీతికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల గుప్పిట్లో రవాణా శాఖ బందీ అయిందని, ఏ పనికి వెళ్లిన బ్రోకర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని రాష్ట్రవ్యాప్తంగా
..మిగతా 2లో

## రియాక్టర్ పేలుడులో 18 మంది మృతి

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

రక్షణ చర్యలకు కలెక్టర్‌కు ఆదేశాలు



అమరావతి ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తజిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో
..మిగతా 2లో

## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

### ఆరు గ్యారంటీలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్: కిషన్ రెడ్డి




**కాశ్మీర్ బీజేపీ ఇన్చార్జిగా కిషన్‌రెడ్డి**
**రాంమాధవ్‌కూ ఎన్నికల బాధ్యతలు**
2

హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ రహత్కర్ హాజరవగా అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు
..మిగతా 2లో

## రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్టేసిన సీఎం

### రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తానాన్న హరీష్ రావు

నేడు యాదగిరి గుట్టకు రాక, ఆలేరులో నిరసన ధర్నా



హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,
..మిగతా 2లో

# హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడిరది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణర్హత లేదని, కొట్టివేయాలని కోరారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలనుకుంటున్నారు ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

# వివేకా కేసులో గజ్జలకు బెయిల్

హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అరెస్ట్ అయిన గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉదయ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో ఎ6 నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. గత విచారణలో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి, సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డాడని తెలంగాణ హైకోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అదీకాక ఇదే హత్య కేసులో దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండిరగ్‌లో ఉన్నాయని సునీత తరుపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇటువంటి పరిస్థితుల్లో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దని హైకోర్టును వైఎస్ సునీతతోపాటు సీబీఐ అభ్యర్థించింది. అలాగే ఉదయ్ కుమార్ పిటిషన్‌లో వైఎస్ సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ బెయిల్ పిటిషన్‌పై ఇరు వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇక ఈ కేసులో నిందితులు ఉదయ్ కుమార్ రెడ్డికి, భాస్కర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కోర్టు దృష్టికి సీబీఐ తరుపు న్యాయవాది తీసుకు వెళ్లారు. ఇప్పటికే పిటిషనర్ మూడు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేస్తే న్యాయస్థానం మూడుసార్లు తిరస్కరిం చిందని సీబీఐ న్యాయవాది ఈ సందర్భంగా గుర్తు చేశారు. బుధవారం నాటి విచారణలో ఉదయ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని గత ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రికి ఎదురుగా జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు. ఉదయ్‌ను కడప సెంట్రల్ జైలులోని అతిథిగృహానికి తీసుకెళ్లి, ఆయన తండ్రి న్యాయవాది సమక్షంలో అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయడంలో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందని సీబీఐ పేర్కొంది.

# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హావిరీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడిరచారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# రియాక్టర్ పేలుడులో 18 మంది మృతి

మొదటి పేజీ తరువాయి...

రియాక్టర్ పేలుడు ఘటనలో 18గురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది అనే సమాచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన, బాధితులకు అందుతున్న సాయంపై ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో 7 గురు చనిపోగా, 30 మందికిపైగా తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చికిత్స పొందుతున్న వారి ప్రాణాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# రవాణా శాఖ పేరును... లంచాల శాఖగా మార్చండి!

మొదటి పేజీ తరువాయి...

నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా, పట్టించుకోని ఉన్నతాధికారులు. తమ వద్ద ఉన్న మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లను చెక్ పోస్టులలో నియమించి ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయలను చెక్ పోస్ట్ అధికారులు గండి కొడుతున్నారు అని సర్వత్ర విమర్శలు ఉన్నాయి. అదే సమయంలో నగర రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న ప్రైవేటు పాఠశాలల బస్సులు, ఇసుక కంకర లారీలపై ఎటువంటి తనిఖీలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ, రాష్ట్ర ఖజానాకు భారీ స్థాయిలో నష్టం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు సరిహద్దు చెక్ పోస్టులను తొలగించి వాహనాల తనిఖీల కోసం అధికారులను అనుమతిస్తే రోడ్డు ప్రమాదాలతో పాటు రాష్ట్ర ప్రధాన స్థాయిలో నిధులు సమకూరుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై దృష్టి సారించి రవాణా శాఖలో సంస్కరణలు ప్రారంభించాలని, అవినీతి జలగలను తొలగించి ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తులు వెలువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నామమాత్రపు స్కూల్ బస్సుల ఫిట్నెస్ లతో రవాణాకు అనుమతులు జారీ చేసి ఇక సంవత్సరకాలం వాటికి జోలికి పోకుండా ఉండడంలోనే మతలబు ఏంటని ప్రజలు ప్రశ్నించారు. సాధారణంగా మే 15వ తేదీ నుంచి స్కూల్ బస్సుల ఫిట్నెస్ లు జరగవలసి ఉంటుంది, కానీ ఆయా జిల్లాల డి టి ఓ లు వెసులుబాటు ఇచ్చి జూన్ మాసం చివరి వరకు ఫిట్నెస్లు చేస్తూ ఉంటారు. ఇందులో గమనించవలసిన విషయము ఏ రోజు కూడా స్కూలు బస్సుల విషయంలో ఫిట్నెస్ ల కాలపరిమితికి సంబంధించిన నిబంధనలను పట్టించుకోరు. సమయంలోపల మాత్రమే స్కూల్ బస్సుల ఫిట్నెస్లు అయిపోయిన తర్వాత జనరల్గా రొటీన్ చెకింగ్ చెయ్యరు. ఇది వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనవాయితీగా పెట్టుకున్న ఒక ప్రక్రియ.




ఒక స్కూల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి బస్సు సౌకర్యాలు చేయాల్సిన బాధ్యత స్కూలు యాజమాన్యానికి ఉంటుంది. కానీ డి టి వో లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కక్కుర్తి పడి మే జూన్ మాసంలో తప్ప ఒక్క స్కూల్ బస్సు కేసులు రాయరు. కారణం ఫిట్నెస్ చేసాము కదా టాక్స్ లు కట్టారు కదా అనే ఆలోచన మాత్రమే చేస్తారు. ఏదైనా యాక్సిడెంట్ జరిగిన తర్వాత మాత్రమే స్కూల్ బస్సు ఫిట్నెస్ ఉందా అని మాత్రమే చూస్తారు. రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రమాణాలు చిన్న పిల్లలు అయిన విద్యార్థి దశ నుంచి స్కూలు బస్సుల భద్రత అవగాహన ప్రోగ్రామ్స్ చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్నో సూచనలు సలహాలు ఇచ్చినప్పటికీ తూతూ మంత్రంగా చేస్తారు. రవాణా శాఖ పై నిర్దిష్టమైన పిర్యాదు వస్తే కానీ ఏసీబీ అధికారులు రంగంలోకి దిగకపోవడం ఆందోళనకరం. ఎంతమంది కమిషనర్ లు వచ్చినా, గ్రీవెన్స్ మీద చర్యలు తీసుకోరు. అంతా గుత్తాధిపత్యం మొత్తం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తప్పితే ఎవరి బాధ్యత ఉండదు. ప్రస్తుత కమిషనర్ ఇల్లంబర్తి ఐఏఎస్ ఆఫీసర్ వచ్చాడు తర్వాత వికాస్ రాజ్ గతంలో ఎలక్షన్ కమిషన్ కు ప్రాధాన్యత వహించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవాణా శాఖకు వచ్చినా ప్రక్షాళన జరగటం లేదు. స్కూలు బస్సులే కాదు ఇటీవల రవాణా శాఖలో ఒకేరోజు 12 ఆఫీసులలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పటికీ ఏ ఒక్కరిలో ఎటువంటి మార్పు లేదు. ఈ విధానాన్ని కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత కొద్దిలో కొద్దిగా కంట్రోల్ చేస్తుందని ప్రజలు భావించినా నిమ్మకు నీరు ఎత్తకుండా అదే రకమైన దోపిడి అదే రకమైన బ్రోకర్ వ్యవస్థ జరుగుతుంది ఇలా స్కూల్ బస్సులే కాదు రోజు ఆఫీసుకు వచ్చే ప్రతి దరఖాస్తు దారునికి ఇదే రకమైన అనుభవం జరుగుతుంది. ఇసుక లారీల మాఫియా, బ్రోకర్ల మాఫియాలో ఇన్స్పెక్టర్ల మాఫియా మొత్తానికి రవాణా శాఖ మాఫియా ఎవరి కంటికి కనిపించక పోవడం గమనార్హం.

# రుణమాఫీ పావుల... మోసం వంద శాతం

మొదటి పేజీ తరువాయి...

మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని, రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని, అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పచ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది విరీరా కాదా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి. సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని విరీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# జన్వాడ ఫామ్ హౌస్ నాది కాదు

మొదటి పేజీ తరువాయి...

స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు. విరీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏంది. ? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు. అవి సోషల్ విరీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏంది. చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా విరీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు విరీద ఫామ్ హౌజ్‌ ఉన్నట్లు విరీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా, నా పేరు విరీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు విరీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో, అవిరీబానో ఉంది కదా దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ముందు మంత్రుల ఫామ్ హౌస్‌ల కూల్చివేతతోనే వీటిని ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోవైపు జన్వాడలో ఫామ్ హౌస్ కూల్చవద్దంటూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖల్కెంది. బీఆర్ఎస్ నేత ప్రదీప్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగర శివారుల్లో పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వీటిపై హైడ్రా ఫోకస్ పట్టింది. ఈ ఫామ్ హౌస్‌లు నిబంధనల మేరకు నిర్మించారా లేక 111 జీవోను ఉల్లంఘించారా అనే కోణంలో ఓ వైపు హైడ్రా, మరోవైపు ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి,వివరాలు సేకరిస్తున్నారు. ఓ వేళ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మిస్తే, వాటిని కూల్చివేసేందుకు ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్ సారథ్యంలో 'హైడ్రా' తన పని తాను చేసుకొంటూ ముందుకు వెళ్తుందనే ఓ చర్చ సైతం సాగుతుంది.

# పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవిరీక్షలో తీసుకున్న నిర్ణయాలను హోంమంత్రి విరీడియాకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలోని పోలీస్‌స్టేషన్‌లో ప్రతి పోలీసు స్టేషన్‌కు ఆరు సీసీ కెమెరాల ఏర్పాటు చేయనున్నామని వివరించారు. ప్రస్తుతం 15 వేల సీసీ కెమెరాలుండగా వీటిలో మరమ్మతుకు గురైనవి ఉన్నాయని తెలిపారు. సీసీ కెమెరాలు, ఇతర ఫింగర్‌ప్రింట్స్, తదితర యంత్రాల నిర్వహణకుగాను పెండిరగ్‌లో ఉన్న రూ.11 కోట్లను విడుదలకు సీఎం అంగీకరించారని పేర్కొన్నారు. అదేవిధంగా పోలీసు శాఖలో కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు అనుమతించారని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి సాగు, రవాణాను పూర్తిగా అరికట్టేందుకు టాస్క్‌ఫోర్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడిరచారు. మహిళల భద్రత గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.గత ప్రభుత్వం సీసీ కెమెరాల బిల్లులు కూడా చెల్లించలేదని హోంమంత్రి అనిత విమర్శించారు. హోంశాఖపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సవిరీక్ష నిర్వహించారు. అనంతరం హోం మంత్రి అనిత విరీడియాతో మాట్లాడుతూ సమావేశం వివరాలను వెల్లడిరచారు.వైకాపా హయాంలో సీసీ కెమెరాల నిర్వహణ కూడా సరిగాలేదు. మహిళల భద్రత గురించి వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో దాదాపు 15వేల సీసీ కెమెరాలు ఉంటే వాటిలో కొన్ని పనిచేయట్లేదు. మరికొన్ని కొత్తవి కావాలి. చాలా చోట్ల సీసీ కెమెరాలు లేక నేరాలు జరుగుతున్నాయి. రద్దీగా ఉండే ప్రదేశాలు, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుంది. నేరస్థులు తప్పించుకోకుండా చూడాలనేదే ముఖ్య ఉద్దేశం. పెండిరగ్ బిల్లులు రూ.11 కోట్లు క్లియర్ చేయాలని సీఎం ఆదేశించారు. పోలీసు శాఖలో కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు అనుమతించారని హోం మంత్రి తెలిపారు.

# కాశ్మీర్ బీజేపీ ఇన్చార్జిగా కిషన్‌రెడ్డి

## రాంమాధవ్‌కూ ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డినీ ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమించారని, నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014%-%20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

# రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్టేసిన సీఎం

మొదటి పేజీ తరువాయి...

ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి విరీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల విరీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల విరీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.



# పారదర్శకంగా భూసేకరణ జరగాలి

మొదటి పేజీ తరువాయి...

చేశారు.ఏం పురోగతి సాధించారు. దక్షిణ భాగంలో భూసేకరణ పక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరిం చాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సవిరీక్ష సమావేశానికి మరో సవిరీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.వి.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కలెక్షన్ల కోసమే హైడ్రా ఆవిర్భావం

మొదటి పేజీ తరువాయి...

క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# జిల్లా కలెక్టర్ మానవత్వం

### స్వయంగా 108 కు ఫోన్ చేసిన కలెక్టర్

### క్షతగాత్రుడికి తక్షణ వైద్య సాయం అందేలా చర్యలు



**కోరుకొండ, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గ పరిధిలో అకస్మిక తనిఖీలలో భాగంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి రాజానగరం జాతీయ రహదారిపై లారీ మోటార్ సైకిల్ ను ఢీకొన్న ఘటనలో గాయాల పాలైన ముగ్గురికి తక్షణ వైద్యం అందించేందుకు 108 ఫోన్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు జిఎస్ఎల్ ఆసుపత్రి వర్గాలతో ఫోన్లో సంప్రదించి తగిన వైద్య సేవలు అందించవలసిందిగా సూచించారు. క్షేత్ర గాత్రులను అంబులెన్స్ ద్వారా జిఎస్ఎల్ ఆసుపత్రి కి పంపడం జరిగింది. జాతీయ రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్త తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వాహన చోదకులకు విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్లో ట్రాఫిక్ పోలీసుల ప్రజాసేవ





**ఉప్పల్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా రోజు ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఉప్పల్ ట్రాఫిక్ సిఐ గా లక్ష్మీ మాధవి బాధ్యతలు చేపట్టాక ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చొరవ చూపెడుతున్నారు. ఉప్పల్ వరంగల్ జాతీయ రహదారిపై వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి వరంగల్ వెళ్లి జాతీయ రహదారి వైపు రోడ్డు చాలా ఇరుకుగా ఉండడానికి తోడు రోడ్డు ఓ మూలన పూర్తిగా ధ్వంసం అయిపోయింది. దీంతో ప్రయాణికులు, పాదాచారులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సహాయంతో డ్రై కాంక్రీట్ వేస్ట్ ద్వారా గుంతలను పూడ్చివేసి రాకపోకలు సాఫీగా జరిగేలా చేశారు. పోలీసుల సేవల పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రశంసించారు. ఉప్పల్ ట్రాఫిక్ నియంత్రణపై ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న కార్యక్రమాల్ని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# బిక్కవోలు ఎస్సైగా రవి చంద్ర కుమార్



**బిక్కవోలు, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం నూతన ఎస్సైగా వాసంశెట్టి రవిచంద్ర కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఎన్నికల అనంతరం బదిలీల్లో భాగంగా గత ఎస్సై బుచ్చిబాబు రాయవరం మండలం బదిలీపై వెళ్ళగా వాసంశెట్టి రవికుమార్ బిక్కవోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ శాంతిభద్రతలు భంగం కలవకుండా జీవనం సాగించాలని అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పేకాట, గుండాట లాంటి అసాంఘిక కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# పీర్జాదిగూడలో పర్యటించిన మాజీ మేయర్

### వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి



**మేడిపల్లి, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** వర్షాలతో నగర ప్రజలు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మేయర్ వెంకట్ రెడ్డి కోరారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ అయోధ్య కాలనీ, సుమ కాలనీలో పర్యటించిన ఆయన రోడ్లపై వరదనీరు నిల్వ ఉండకుండా, చెరువులు, కుంటలు, డ్రైనేజి లో పూడికలు ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న మూడు రోజుల్లో నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల వద్ద ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్, వెంకన్న, రమణారెడ్డి, కైసర్, అనిల్, కిరణ్ శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి నరసింహ బాల నర్సింహ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 11వ వార్డు సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం

### తక్షణమే వార్డు అభివృద్ధిపై దృష్టి సారించాలి: అరుణ గౌడ్





**తూప్రాన్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ గౌడ్ బుధవారం తన వార్డులోని పలు సమస్యల గురించి కమిషనర్ కు వినతి పత్రాన్ని అందచేసినారు. ముఖ్యంగా వార్డును శానిటేషన్ ద్వారా పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు ఇంతకుముందు చురుకుగా శానిటేషన్ కార్యక్రమాలు చేసేవారు. కానీ నేడు దానికి విరుద్ధంగా ఒకరు లేక ఇద్దరితో సూచి శుభ్రత కార్యక్రమాలు చేయడం ద్వారా పలు వీధుల గుండా ఎక్కడ చేత అక్కడే ఉండిపోవడం జరుగుతుందని చెత్త సేకరించే వాహనం ఇదివరకు ప్రతినిత్యం వచ్చేది ఇప్పటి పరిస్థితులు మూడు రోజులకు ఒక మారు రావడం జరుగుతుంది వార్డుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకు పోతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడతారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లడం లేదని వీధి దీపాలు ఉన్న రాణి వాటిని సరి చేయడం లేదని కొత్తగా అవసరమైన ప్లేస్ లో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో వేసిన సీసీ రోడ్డుపైన మంజూరైనప్పటి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వర్షం కాలం కారణంగా జారీ పడుతున్నారని స్కూలుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారని వివరించారు. తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంట్రన్స్ లో గతంలో డివైడర్ పక్కన రోడ్డు పనులు జరిగినప్పుడు రోడ్డు గుంతల మయంగా మారితే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వెల్లడించారు. మరియు కౌన్సిలర్ సొంత నిధులు వెచ్చించి మట్టితో మరమ్మతులు చేయడం జరిగిందని గత ప్రభుత్వంలో తూప్రాన్ రోడ్ నుంచి పడాలపల్లి వైపు మరలే వెంచర్ లో ఏర్పాటు చేసిన బటర్ఫ్లై లైట్లు వెలిగేటట్టు చేయ వలసిందిగా కోరుచున్నాము. ఇదీ ఒక వార్డు సమస్యయే కాదు ఇటువైపుగా వెళ్లే గ్రామాలు వట్టూరు, నాగులపల్లి వెళ్లే ప్రయాణికులు సైతం ఉంటారు దీన్ని దృష్ట్యా తక్షణమే ఏర్పాటు చేసిన లైట్లు ఆన్ చేయవలసిందిగా కోరడం జరిగింది. గత ప్రభుత్వంలో మంజూరైన ఓపెన్ జిమ్ ను పడాలపల్లి గ్రామానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాం అలాగే చిన్నాచితకా సమస్యలు ఏమున్నా కమిషనర్ వెంటనే స్పందించి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పరచాలని విలీన గ్రామమైన 11వ వార్డును అభివృద్ధి చేయాలని వార్డులోని ప్రజలు కౌన్సిలర్ ను కోరారు. అందులో భాగంగానే బుధ వారం వినతిపత్రం కమిషనర్ కు అందజేశారు. అప్పటికి పట్టించుకోకపోతే రాబోయే వారం రోజుల్లో అవసరమైతే కలెక్టర్ వద్దకు వెళ్లినా మా సమస్యలు పరిష్కరించు కునేందుకు వార్డు సభ్యులను కలసికట్టుగా పోరాడుతమని విన్నపాని వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ఈ వినతి పత్రాన్ని నిర్లక్ష్య పరచి పడాలపల్లి విస్మరించినట్లయితే రాబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సిందిగా 11వ వార్డు కౌన్సిలర్, ప్రజలు వెల్లడించారు.

# చెంగిచెర్ల కమేలాను సందర్శించిన బోడుప్పల్ మేయర్

### అక్రమంగా పార్కింగ్ ఫీజు వసూలుపై ఫిర్యాదు



**బోడుప్పల్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో గల కమేలా నుండి వస్తున్న దుర్వాసన కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదుతో బుధవారం బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమీషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, చెంగిచెర్ల గ్రామ వాసులతో కలిసి కమేలాలో పర్యటించారు. దుర్వాసన రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కమేలా నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత లాంటి విషయాలపై నివేదిక ఇవ్వాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బీఎన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు కొత్త ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాకు ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు కుర్రి శివశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల యాదగిరి, కొత్త విక్రమ్ గౌడ్, కమేలా నిర్వాహకుడు ఇంచార్జ్ యాకూబ్, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేత

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బుదవారం బాధితులకు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అందజేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాదాపు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. బాధితులు సీఈఐఅర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి మొబైల్ ఫోన్ ను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐఅర్ పోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కోరారు. మొబైల్ తిరిగి తమ చేతికి వచ్చినందుకు సిఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని తిరిగి మొబైల్ ను ఎస్ఐ చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమలను పెంచి పోషిస్తున్న మున్సిపాలిటీ

### దోమ కాటుతో రోగాల పాలవుతున్న మున్సిపల్ ప్రజలు



**ఉప్పల్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ టు పరిధిలోని ప్రజలు దోమల బెడదతో అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంటమాలజీ విభాగం అధికారులు అంతంత మాత్రంగానే చేపడుతున్న కార్యక్రమాలు ప్రయోజనం చేకూర్చలేక పోతున్నాయి. పేదల కాలనీలో దోమల నివారణకు చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అనేక కాలనీలో ఓపెన్ నాళాలలో పిచికారి చేయడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఉప్పల్ లోని బీరప్ప గడ్డ, గణేష్ నగర్, శ్రీనగర్, సెవెన్ హిల్స్, ఆదర్శ నగర్, కుమ్మరి కుంట, వెస్ట్ బాలాజీ హిల్స్, కావేరి నగర్, రామంతపూర్ డివిజన్ పరిధిలోని కెసిఆర్ నగర్, కేటీఆర్ నగర్, శ్రీకృష్ణ నగర్, సాయి కృష్ణ నగర్, హబ్సిగూడ డివిజన్లోని ఎస్సీ బస్తి, గిరిజన బస్తీ, చిలుక నగర్ డివిజన్లోని ఇందిరానగర్, మర్రి చెట్టు ప్రాంతం, న్యూ రాంనగర్, మల్లికార్జున నగర్ లాంటి అనేక కాలనీలలో దోమల బెడద విపరీతంగా ఉంది. కనీసం రాత్రి సమయంలో కంటి నిండా కునుకు తీసే పరిస్థితి లేదని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు దోమలు, నిద్రలేమి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని, అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎంటమాలజీ విభాగం అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపమే ఇందుకు కారణం అవుతుందని తెలుస్తుంది. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు దోమల బెడదపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉప్పల్ సర్కిల్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వర్గీకరణ అమలు చేస్తే మాలల సత్తా చూపిస్తా


### మాల మహానాడు ఆధ్వర్యంలో అడ్డగూడూరులో బంద్



**అడ్డగూడూర్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా అడ్డగూడూర్ మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిజాల ప్రవీణ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకుతో కులాల మద్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలనే దురుద్దేశ్యంతో భాజపా రాజకీయం చేస్తుంది. రిజర్వేషన్ల వర్గీకరణ, క్రీమీ లేయర్ అంటూ రిజర్వేషన్లను ఎత్తేసే కుట్రకు భాజాపా తెరలేపింది. మాల వ్యతిరేక విధానాలు పాటిస్తున్న భాజపా పార్టీని మాల ద్రోహిగా ప్రకటిటిస్తున్నాం. భాజపా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలనుకుంటే ఆర్టికల్ 341 సవరించి పార్లమెంటులో బిల్లు పెట్టి చేయాలి. అలా కాకుండా రాష్ట్రాలకు అధికారాన్ని ఇస్తే పాలకులు తమకు అనుకూలంగా కులాలకు పట్టం కట్టి మిగిలిన కులాలను అణిచివేసే ప్రమాదం ఉంది. కాబట్టి తక్షణమే సుప్రీం కోర్టు తమ తీర్పును పున:సమీక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో హైదరాబాదును అష్ట దిగ్బంధనం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాల సత్తా చూపిస్తాం అని అన్నారు. అడ్డగూడూర్ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వగానే అందులో ఏముందో చదవకుండానే మాదిగల ఓట్ల కోసం మేము తక్షణమే ఆర్డినెన్సు తీసుకొస్తామని అన్నావు. ఏ ప్రాతిపాదికన వర్గీకరణ చేస్తావు, ఒంటెద్దు పోకడలకు పోతే మాలల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు కమలాకర్ నిఖిల్ ప్రవీణ్ ప్రశాంత్ బన్నీ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి మరమ్మతులు చేపట్టండి

### కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన కౌన్సిలర్ ఉమా



మేడ్చల్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఉమ రహదారిపై ఏర్పడ్డ గుంతలను మరమ్మత్తుల ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ 44 హైవే కి సంబంధించిన ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వల్ల రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రోడ్డు నిర్మాణం చేయవలసిందిగా అధికారులను ఆదేశించవలసినదిగా అలాగే ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల పిల్లర్ నెంబర్ 56 దగ్గర చెరువుకు సంబంధించిన నాలా పూర్తిగా మట్టితో నింపడంతో నీళ్లు మొత్తం రోడ్డుపైకి రావడం జరుగుతుందని దీనికి సంబంధించిన నూతన కల్వర్టు నిర్మించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించి కలెక్టర్ ఉన్నతాధికారులతో చర్చిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

# పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్



**తాండూరు, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** పాఠశాలల్లో అధిక విద్యార్థులు ప్రవేశాలు పొందే విధంగా కృషి చేయాలని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షరీఫ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పర్యవేక్షణలో భాగంగా పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ బషీరాబాద్ మండల పరిధిలోని క్యాద్గిర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు, గంగ్వార్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సందర్శించి, పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండయ్యతో, ప్రధానోపాధ్యాయులు భవాని తో మాట్లాడుతూ పాఠశాలల్లో అధిక విద్యార్థులు ప్రవేశాలు పొందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా గంగ్వార్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే మెథడ్ పద్ధతిన విద్యార్థులకు విద్యా బోధన అందించాలని వెల్లడించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ పద్ధతులను తర్ఫీదు ఇవ్వాలని వెల్లడించారు. ఎఫ్.ఎల్.ఎన్ వివరాలను సకాలంలో కాంప్లెక్స్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.

# ఉస్మానియా నుండి డాక్టరేట్ పొందిన నీలం



**అడ్డగూడూర్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన నీలం నవీన్ కుమార్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టర్ రేట్ పొందాడు. డాక్టర్ కనకదుర్గాంబ పర్యవేక్షణలో స్టడీ ఆన్ స్కాలస్టిక్ బ్యాక్ వార్డెనేస్ ఆఫ్ హై స్కూల్ స్టూడెంట్స్ ఇన్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విద్యాలయం నుంచి డాక్టర్ రేట్ ప్రధానం చేశారు. అంతేకాకుండా గిరిజన సంక్షేమ కళాశాలలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించి విధులు నిర్వహిస్తున్నారు. తన విజయంలో తన కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలియజేశాడు. నవీన్ కుమార్ ను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, అధ్యాపకులు, మిత్రులు అభినందించారు.

# అంగన్వాడి మేడి సుభాషినికి కలెక్టర్ ప్రశంసా పత్రం



**తల్లాడ, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో మల్లవరం గ్రామానికి చెందిన మేడి సుభాషిని, బెస్ట్ అంగన్వాడి టీచర్ అవార్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీద తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుభాషిని అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి మా భర్త మేడి రామారావు ప్రోత్సాహం చాలా ఉన్నది ఎప్పుడు నన్ను ప్రోత్సహించేవారు విధి నిర్వహణలో నాకు తోడుగా ఉండి నేను ఇంకా బాధ్యతగా పనిచేసే విధంగా సూచన సలహాలు ఇచ్చేవారు. నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా గ్రామస్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడంతో మల్లవరం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో సంతోష కరమైనటువంటి వాతావరణం చోటుచేసుకుంది.

# బిఎల్ఓ లతో తహసిల్దార్ సమావేశం



**ముస్తాబాద్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల తహసిల్దార్ సురేష్ ఆధ్వర్యంలో బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రత్యేక సారాంశ సవరణ 2025 గూర్చి నిష్ణాతులైన ఇద్దరు నిపుణులచే వివరముగా బిఎల్ఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కునమోదు ప్రక్రియ సారాంశ సవరణ ఈ నెల 20 నుండి వచ్చే అక్టోబర్18.2024 వరకు పూర్తి చేయాలన్నారు. అలాగే వచ్చే సంవత్సరం జనవరి 01.2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటర్ జాబితాలో ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు చొరవ తీసుకొని అవగాహన కల్పించాలని, చనిపోయిన వారిని తొలగించి, మార్పులు చేర్పులను సరి చేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ విషయాలు ప్రత్యేక సారాంశ సవరణ 2024 జాబితా యందు చేపట్టాలని బిఎల్ఓ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి పట్టణంలో సహారా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. వారి వెంట దామనాగన్న మాజీ ఎంపీపీ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి దావీద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

*-నారాయణఖేడ్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):*

## విద్యుత్ చౌర్యం చేసిన వ్యక్తికి జరిమానా



**తూప్రాన్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ వీధి కరెంట్ స్తంభం నుండి అక్రమంగా విద్యుత్తును వినియోగించుకొని విద్యుత్తు చౌర్యానికి పాల్పడినందున మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తును చౌర్యం చేసిన దుర్గయ్య అనే వ్యక్తికి తూప్రాన్ మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ఎనిమిది వేల రూపాయల జరిమాన విధించారు. ఇంకెప్పుడూ ఇలాంటి విద్యుత్ చౌర్య కార్యక్రమాన్ని చేయకూడదని హెచ్చరించారు.

## వలిగొండ ఆరోగ్య కేంద్రం తనిఖీ

### భువనగిరి జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ రావు.



**వలిగొండ, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ రావు వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. అన్ని రికార్డులను పరిశీలించారు. ఔట్ పేషంట్స్ సర్వీస్ లను పరీక్షించారు. జ్వర కేసుల నమోదును పరిశీలించారు. అనంతరం వేముల కొండ ఆరోగ్య ఉప కేంద్రం లో పిల్లలకు టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన పిల్లలందరికీ టీకాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిద్ధ్, సూపర్వైజర్ లు ప్రవీణ్, అనురాధ, మరియమ్మ, ఏఎన్ఎం వినోద, సుస్మిత, ఆశ కార్యకర్తలు కృష్ణ వేణి, సౌజన్య, రామలీల, కవిత, సూర్యకాంతం, పావని, నీరజ, సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ హెచ్ఐవి బాధితులకు.. వైద్య ఆరోగ్య సిబ్బంది అండ

### డీఎంహెచ్ ఓ డాక్టర్ రఘునాథ స్వామి




**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** అనాథలు, దుర్బల పిల్లల (ఓవిసి) కార్యక్రంపై జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.టి.రఘునాథస్వామి, పాల్గొన్నారు. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. సిఎల్ హెచ్ఐవితో నివసిస్తున్న పిల్లలు, అధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. హెచ్ఐవి తో నివసిస్తున్న పిల్లలు ప్రస్తుత పురోగతి, పిల్లలు కుటుంబాలకు పోషకాహార పంపిణీ కుటుంబాల ద్వారా జీవనశైలి వారి అనుభవాలు, అవసరాలను, కార్యక్రమ అమలులో ఎదురయ్యే సవాళ్లు, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిస్పందన కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## ఆడబిడ్డకి రక్షణ కల్పించాలి

### నిందితులను కఠినంగా శిక్షించాలి

### జనసేన పార్టీ శ్రేణుల డిమాండ్




**తిరుపతి, అగస్ట్ 21 (నిఘా న్యూస్):** కోల్‌కత్తా లోని డాక్టర్ పై అత్యాచారం చేసి కిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితురాలి కుటుంబానికి మద్దతుగా బుధవారం తిరుపతిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కిరణ్ రాయల్, ఆరణి శివ కుమార్,ఆరణి మదన్,రాజా రెడ్డి, ఆకెపాటి సుభాషిణి,ఆకుల వనజ,లక్ష్మి, ముక్కు సత్యవంతుడు, బాబ్జీ, హరి, సుమన్ బాబు, సునీల్, ఆనంద్, రాజేష్ ఆచారి, మునస్వామి, హేమంత్, రమేష్, ఆది,సుధ, సుమంత్,కిషోర్ మరియు ముఖ్య నేతలు వీరమహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని బాధితురాలికి వారి కుటుంబానికి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే నిందితులకు శిక్ష పడేలా చట్టాలలో మార్పులు రావాలన్నారు. ఆడబిడ్డకి రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షాకాలం జాగ్రత్తల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**నాచారం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో చిన్న వర్షానికి సైతం పలు ప్రాంతాలలో వర్షపు నీళ్ళు నిలిచి ఉండడంతో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఇంజనీరింగ్ జలమండలి అధికారులతో కలిసి నాచారంలో పర్యటన చేయడం జరిగింది.ముఖ్యంగా మ్యాన్ హోల్ లో నెలకొన్న సిల్ట్ తొలగించక పోవడం వల్ల చిన్న వర్షానికి సైతం ఎక్కడికక్కడ నీళ్లు నిలిచి పోతున్నాయని ప్రత్యక్షంగా అధికారుల ముందే మ్యాన్ హోల్ పై కప్పులు తొలగించి చూపించడం జరిగింది. ఈ విధంగా మ్యాన్ హోల్లలో పూర్తిగా సిల్టు నిండి ఉంటే వర్షపు నీళ్ళు మురుగునీళ్లు ఎట్లా వెళ్తాయని అధికారులను నిలదీశారు. అలాగే ఇందిరానగర్ లో ఉన్న ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి సుమారు ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు డిసిల్టింగ్ చేయదంలేదని డివిజన్ కార్పొరేటర్ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఇంజనీరింగ్ అధికారులను, ఎస్ టి పి అధికారులను, జలమండలి అధికారులను ట్రంక్ లైన్ మెయింటెనెన్స్ ఎవరు చూస్తున్నారని అడగగా మేము కాదంటే మేము అంటూ జలమండలి, ఇంజనీరింగ్ వాళ్లు అలాగే ఎస్ టి పి వాళ్లు కూడా తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులని జలమండలి అధికారుల సహాయంతో ట్రంక్ లైన్ లోని మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు. మరో వారంలో ఈరోజు చేసిన ఫిర్యాదులన్నీ పరిష్కరించాలని నాచారంలో డీసిల్టింగ్



పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అలాగే ట్రంక్ లైన్ లోని సిల్ట్ తొలగించాలని వారం తర్వాత మళ్లీ వచ్చి చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి జలమండలి జిఎం సంతోష్ డీజీఎం ,సతీష్ ఇంజనీరింగ్ ఈ ఈ హరిలాల్, డిఈ రూప ఇన్చార్జ్, ఏఈ స్రవంతి శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ఎంటమాలజీ ఏఈ రమేష్, స్థానిక బారాస నాయకులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలి




### హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**శ్రీకాకుళం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి,ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్ కతాలోని ఆర్.జి.కార్ ఆస్పత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికో పై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, పని ప్రదేశాల్లో మహిళలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం తీసుకురావాలని కోరుతూ శ్రీకాకుళం అంబేద్కర్ జంక్షన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కలకత్తానగరం ఆర్.జి కార్ హాస్పిటల్ లో వైద్య విద్యార్థినిని దుర్మార్గంగా చంపడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇలాంటి దారుణానికి ఒడి కట్టిన వారిని కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రాణాలు పోసే డాక్టర్లను ప్రాణాలు తీయడం అత్యంత హీనకరమైన చర్యని అన్నారు. దేశం దిగ్భ్రాంతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య వెనుక డ్రగ్ మాఫియా,సంఘ వ్యతిరేక శక్తులు ఉన్నట్టు రకరకాల కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ త్వరితగతిన పూర్తి చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డాక్టర్లకు, ప్రత్యేకించి మహిళా డాక్టర్లు,నర్సులు ఇతర వైద్య సిబ్బంది భద్రతకు సమగ్ర చట్టం వెంటనే తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియుతో పాటు సాహితీ స్రవంతి, పట్టణ పౌరసంక్షేమ సంఘం, వివిధ సంఘాల నాయకులు కృష్ణవేణి, ఎం.ఆదినారాయణ మూర్తి, కే.సూరయ్య, కే.శ్రీనివాస్, ఎం.గోవర్ధనరావు, ఆర్.ప్రకాశరావు టి.త్రినాధరావు ఎల్.రామప్పడు ఎం.రమణ, ఏ.సత్యనారాయణ, ఎం.నాగేశ్వరరావు, సి.హెచ్.సూర్యనారాయణ, పి.గపాలరావు, ఆర్.అప్పారావు, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

# హింసకు గల కారణాలను... తొలగిస్తేనే మహిళలకు రక్షణ

### ఫలక్ నుమా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్):** సమాజంలో పెరుగుతున్న హింసకు కారణాలను సమూలంగా తొలగిస్తే తప్ప ఈ అత్యాచారం పర్వం ఆగదని ఫలక్నామా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలక్నామాలో బెంగాల్ ఆర్ జికార్ హాస్పిటల్లో అత్యాచారానికి బలై మరణించిన వైద్య విద్యార్థికి శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ ఘటనలో పాల్గొన్న నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్.శశికళ, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ పాతబస్తీ అధ్యక్షులు ఎస్.రామకృష్ణ శాస్త్రి, టీసీసీ చీఫ్ కో-ఆర్డినేటర్ ముత్యం





యాదవ్, కళాశాల లెక్చరర్స్ డాక్టర్ దేవిడ్, డాక్టర్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ తో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కాండీల్స్ వెలిగించి, ప్లకార్డులు ద్వారా శ్రద్ధాంజలి ఘటించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# సీజనల్ వ్యాధులతో వైరస్ వ్యాప్తి

- జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్యం తీసుకోవాలి
- సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** వర్షాకాలం కొనసాగుతుంది. కావున కాలానుగుణ వ్యాధులలో భాగంగా వివిధ వైరస్ ల వ్యాప్తి వలన ప్రజలకు అధిక జ్వరాలు సంక్రమించే అవకాశాలు అధికంగా ఉంటాయని, ఈ విషయంపై డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, జ్వర లక్షణాలు ఉన్నవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ డాక్టర్లకు సూచించారు. పర్యవేక్షణలో భాగంగా సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయిబాబా యాదవ్ కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని డి.బి.ఆర్ మిల్స్ పరిధిలోని అరుంధతి నగర్ బస్తీ దవాఖానకు సందర్శించి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్ శ్రీనివిష తో మాట్లాడి తెలుసుకున్నారు. అదేవిధంగా డాక్టర్ తో మాట్లాడుతూ జ్వర లక్షణాలతో ఆసుపత్రికి సందర్శించిన వారికి నాణ్యమైన వైద్య సేవలలో భాగంగా వారి రక్త నమూనాను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి చేయించాలని సూచించారు. తద్వారా వారికి జ్వరం సంక్రమించడానికి మూల కారణాలు సులభతరంగా తెలుస్తాయని తెలిపారు.



దీంతో జ్వర పీడితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లకు సౌకర్యంగా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. దీంతో నాణ్యమైన వైద్య సేవలు జ్వర పీడితులకు అంది వారు త్వరితగతిన ఆరోగ్యవంతులు అవుతారని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తుల విషయంలో, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం విషయంలో టెలి మేడిసిన్ లో భాగంగా ప్రత్యేక వైద్య నిపుణులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్య స్థితి గతులను, గర్భిణీ స్త్రీల ఆరోగ్య విషయాన్ని ప్రత్యేక వైద్య నిపుణులను తెలిపి, వారి సూచనలు, సలహాల మేరకు రోగులకు, గర్భిణీ స్త్రీలకు అవసరమగు మాత్రలు, ఔషధాలు అందించి వారికి నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా అహర్నిశలు కృషి చేయాలని కోరారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**కూచిపూడి, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్):** కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర రావు ఆదేశాల మేరకు పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాకర్ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్సై సుబ్రహ్మణ్యం కి రాబడిన రహస్య సమాచారంతో వారి సిబ్బంది వెంటబెట్టుకొని కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలంకిపాడు గ్రామములో శివారు ప్రాంతాలలోని బహిరంగ ప్రదేశంలో కొంత మంది వ్యక్తులు కోతముక్క అనే పేకాటలో డబ్బులు పణంగా పెట్టి ఆడుచుండగా, వారిలోని కొంతమందిని పట్టుకోని వారి వద్ద నుండి 17,200 నగదు, స్వాధీనం



చేసుకొని, వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అసాంఘిక కార్యక్రమాల ఆచూకి గురుంచి ఏదైనా సమాచారం ఉన్న యడల పోలీస్ వారికి సమాచారం చెప్పవలిసింది గాను, అలా తెలియపరిచిన వారి వివరములు గోప్యముగా ఉంచడం జరుగుతుంది. చట్ట వ్యతిరేక పనులు చేసిన యడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోనబడుతుంది. మండలంలోని వాహణదారులు తప్పకొండ సరైన పత్రాలు వాహనం వెంట తెచ్చుకోవాలని. లేదంటే చాలనాలు విధించ బడతాయని తెలిపారు.

## వయినాడ్ బాధితులకు లక్షా 15 వేల విరాళం




**ఖమ్మం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన కేరళ రాష్ట్రం వయనాడ్ బాధితులకు సిపిఐ జిల్లా సమితి విరాళాల ద్వారా సేకరించిన మొత్తాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శికి అందజేశారు. జిల్లాలో వివిధ కేంద్రాల నుండి సేకరించిన మొత్తాన్ని చెక్కు రూపంలో బుధవారం అందజేశారు. రూ.1,15,578 చెక్కును జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కూనంనేని సాంబశివరావుకు అందజేశారు. సత్తుపల్లి నుంచి సేకరించిన రూ.11,250, కూసుమంచి నుంచి సేకరించిన రూ.7వేలు, ఖమ్మంజిల్లా నుంచి సేకరించిన రూ.97,320 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో శివశక్తుల బోనాల



**డోర్నకల్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా డోర్నకల్ లో మున్సిపల్ కేంద్రంలో బుధవారం శివశక్తులు ముత్యాలమ్మ బోనాలతో సందడి చేశారు. డీజే పాటలతో మేళతాళాలతో భక్తిశ్రద్ధలతో సుభాష్ స్ట్రీట్ విది మీదిగా రైల్వే స్టేషన్ మెయిన్ బజార్ నుండి ముత్యాలమ్మ గుడి వరకు చేరుకొని గుడి సన్నిధిలో మోకాళ్ళతో ప్రదర్శనలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శివశక్తులు సమ్మక్క శ్రీనివాస్, శోభ, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో డోర్నకల్ మండల అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ట్రాంజెండర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుకుంటూ సంప్రదాయం ముత్యాలమ్మ తల్లికి బోనాలు నిర్వహిస్తామని తెలిపారు. ముందు భవిష్యత్ అమ్మవారు ఆశీస్సులతో మరింత ఘనంగా చేస్తామని పేర్కొన్నారు ట్రాంజెండర్ల సందడితో డోర్నకల్ లో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో రాధిక, మానస, సమంత, దుర్గ నందిని తదితరులు పాల్గొన్నారు.


## కట్ట లక్ష్మమ్మకు మాల మహానాడు నివాళులు



**వలిగొండ, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో కట్ట అశోక్ మాతృమూర్తి కట్ట లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నాగారంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పెరుమాళ్ళ యాదగిరి, వలిగొండ మండలం మాల మహానాడు అధ్యక్షులు నీలం నరేందర్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం బిక్షపతి, జంగం రాములు, వల్లమల్ల రఘుపతి, సంగిశెట్టి నరసయ్య, బుంగ రాములు, సంభోగు బాలస్వామి, వల్లమాల రత్నయ్య, సలబద్రి మహేందర్, గడ్డం ప్రకాష్, సంగిశెట్టి చంద్రయ్య, సంగిశెట్టి విజయ్ కుమార్, సంభోగు విజయ్ కుమార్, బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి సొంత ఊర్లో సన్మానం

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాము యాదవ్



**తుంగతుర్తి, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** త్రిపుర గవర్నర్ బాధ్యతలు స్వీకరించిన నల్లు ఇంద్రసేనారెడ్డి మొదటిసారి సొంత నియోజకవర్గం తుంగతుర్తి మండల కేంద్రం సిరి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి రావడంతో వారికి సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి విద్యార్థి దశ నుండి నమ్మిన సిద్ధాంతం కోసం ధర్మం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన సామాన్య కార్యకర్త నుండి మూడుసార్లు అసెంబ్లీ శాసనసభ్యులుగా ఎన్నికై రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి బిజెపి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి దేశంలోనే అత్యున్నత గౌరవస్థానం త్రిపుర గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించడం మాలాంటి కార్యకర్తలకు ఎంతో ప్రోత్సహిస్తుందని సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు,బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్ర,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా,తుంగతుర్తి, మండల అధ్యక్షులు గాజుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి చెర నుండి బయటపడ్డాం.. ఎమ్మెల్యేనాని వెంట నడుస్తాం

### టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్ తోట చిరంజీవి రెడ్డి, ముదిరాజ్ చంద్ర అనుచరులు

**చంద్రగిరి, అగస్ట్ 21 (నిఘా న్యూస్):** గత పదేళ్లగా వైసీపీలో ఉంటూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి అహర్నిశలు కృషి చేసి కష్టపడి పనిచేసినా గుర్తింపు లేక, ఆయన స్వార్థ రాజకీయాలకు బలై చెవిరెడ్డి చెర నుండి బయటపడ్డాం ఎమ్మెల్యే పులివర్తి నాని వెంట నడుస్తాం అంటూ వేదాంతపురం మాజీ సర్పంచ్ తోట చిరంజీవి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ముదిరాజ్ చంద్రాలు తన అనుచరులతో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని టిడిపి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి, కార్యకర్తలకు మంచి గుర్తింపునిస్తూ ప్రజలకు సుపరిపాలనను ఎమ్మెల్యే పులివర్తి నాని సాగిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపుతున్న చొరవను ఆదర్శంగా తీసుకొని ఆయన వెంట నడిచేందుకు ముందుకొచ్చామని మాజీ వార్డు సభ్యులు ముదిరాజ్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నానికి దుశ్శాలువా గజ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. స్థానికులు పలు సమస్యల పట్ల ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మీ సమస్యలపై ఆయన స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మహాభారతం నీతి పబ్రోద పురాణం

### తెలియక ఇచ్చిన మాటకు కట్టుబడి గయుడి రక్షణకు పూనుకున్న అర్జునుడు



**రామచంద్రాపురం, అగస్ట్ 21 (నిఘా న్యూస్):** మహాభారతం ఎన్నో నీతివంత ప్రబోధాలకు పెట్టింది పేరు. కృష్ణార్జునలు చక్కటి మిత్రులు. వారిరువురు నరనారాయణులుగా పేరుగాంచారు. అయినా వారి మధ్య ఓ సంఘటన యుద్ధానికి దారి తీసింది. గయుడు అనే రాజు ఆకాశంలో సతీమణితో వెళుతూ ఉమ్మి వేయటం, దానిని వాయు దేవుడు పనిగట్టుకుని రెండు చేతులతో గంగను తీసుకుని సూర్యునికి అర్ఘ్యం సమర్పిస్తున్న సమయంలో అందులో గయుడు ఉమ్మిన ఎంగిలి పడేటట్లు చేయటం,దాని ఆగ్రహించి గరుడుని చంపుతానని శ్రీకృష్ణుడు శపదం చేయటం,ఆ విషయం తెలిసి నారదుడి సూచనతో అర్జునుడుని శరణు కోరటం. తీర విషయం తెలుసుకున్న అర్జునుడు చింతించటం. అయిన ఆర్తత్రాణపరాయణతకే అర్జునుడు కట్టుబడి శ్రీ కృష్ణుడుతో యుద్ధనికి పూనుకోవడం,దేవతలు వారిద్దరిని మధ్య మార్గంగా యుద్ధ విరమణ చేయించటం వంటి ఘట్టలను సిరామాపురం మహా భారత ఉత్సవాలలో బుధవారం మధ్యాహ్నం అనసూయ భాగవతారని హరికథగా ఆలాపించారు రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పౌరాణిక నాటకంగా ప్రదర్శించారు. శ్రీరామపురంకు చెందిన డి రామకృష్ణయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మురళి ,హరిప్రసాద్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామ పెద్దలు భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

## ఎట్టకేలకు బ్యాంకర్స్ దొంగల అరెస్ట్




**కోరుకొండ, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** గత ఫిబ్రవరి నెలలో అర్ధరాత్రి సమయంలో కోరుకొండ గ్రామం లో మసీద్ ప్రక్కన ఉన్న శ్రీ లక్ష్మి అయ్యప్ప బ్యాంకర్స్ బ్యాంకర్స్ షాప్ లో దొంగతనం జరగగా కోరుకొండ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ అడపా నాగ మురళిని కాపవరం గ్రామ శివారులో పులిదిండి కిరణ్, బొమ్మోతి సుదీర్ కుమార్ ను అరెస్టు చేసి, వారివద్ద నుండి 42.5 గ్రాముల బంగారపు వస్తువులు 450 గ్రాముల వెండి వస్తువులు రికవరీ చేయటం అయినది తెలిపారు. ముద్దాయి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ దగ్గిర హన్మకొండ, రాజుపేట లలో ముత్తూట్ ఫైనాన్స్, కెనరా బ్యాంక్ లలో బంగారపు వస్తువులు తాకట్టు పెట్టటం జరిగింది. అది రికవరీ చేయవలసి ఉన్నది అని అన్నారు. ముద్దాయిలు ఇద్దరు పాత నేరస్థులు. ముద్దాయిలు ఇద్దరినీ రిమాండ్ కు పంపించారు. ఈ దొంగతనం కేసును చేదించటం లో ప్రతిభ చూపించిన కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బందికి, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డులు ఇస్తానని ప్రకటించారు.

## బస్ స్టాండ్ నిర్మాణం హామీని మరిచిన ఎమ్మెల్యే




### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ఆధ్వర్యంలో ధర్నా

**వలిగొండ, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్ ని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 12 సంవత్సరాల క్రితం రిక్వెస్ట్ బస్టాండ్ మంజూరైంది పూర్తిస్థాయిలోన బస్టాండ్ నిర్మాణం చేయడంలో ప్రభుత్వం లోపంగా ఉండడంతో పని మొదలు పెట్టి మధ్యలో వదిలేసిన పరిస్థితి ఉందన్నారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత భువనగిరి ఎమ్మెల్యేగా గెలిచిన కుంభం అనిల్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి సమస్య వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఎమ్మెల్యే వెంటనే రిక్వెస్ట్ బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయిస్తా అని హామీ ఇచ్చి మర్చిపోయిన పరిస్థితి ఉందన్నారు ఎమ్మెల్యే స్పందించి నెల రోజుల్లో బస్టాండ్ వద్దా నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు మండల కేంద్రానికి విద్యార్థులు ఏదో విధంగా వచ్చినా కళాశాలకు రావాలంటే కళాశాల వద్ద బస్సులు ఆగకపోవడంతో మండలంలోని టౌన్ లో దిగిన తర్వాత కళాశాల వరకు నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి వస్తుంది కళాశాలకు రావాలంటేనే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి కనిపిస్తావుందన్నారు. అదే విధంగా కళాశాల సమయం అయిపోయిన తర్వాత కళాశాల వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు కళాశాల బయట బస్సుల కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండ కొట్టిన వర్షం వచ్చిన బస్టాండ్ ఉంటే అందులో నిలబడటానికి అవకాశం ఉంటుంది కానీ వర్షం వచ్చిన ఎండ కొట్టిన ఎండల్లో వర్షంలో ఉండవలసిన పరిస్థితి కనిపిస్తా ఉందన్నారు అదే విధంగా కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్ ను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలన్నారు బస్టాండ్ నిర్మాణం అయేంతవరకు కళాశాల వద్ద విద్యార్థులకు అనుగుణంగా బస్సులు ఆపి విద్యార్థులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఫర్దిన్ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ కళాశాల నాయకురాలు బిందు,నవనీత,రుచిత,వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక కేంద్రంగా జములాపురం

- ఎర్రుపాలెం మండలానికి నీటి ఇబ్బందులు లేకుండా చేస్తా
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** గత పది సంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలం జములాపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు.జములాపురాన్ని రాష్ట్రానికి ఒక పర్యాటక కేంద్రంగా మార్చే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఎనిద్రం చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులు రెండు రోజులపాటు జమలాపురంలో గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జములాపురం టూరిజం ప్రాజెక్టుగా ప్రకటించినప్పటికీ గత పాలకుల అలసత్వం వల్ల అభివృద్ధి జరగలేదన్నారు. జమలాపురం చెరువు అహ్లాదకరంగా ఉండేలా అనుమతులు మంజూరు చేశాం అన్నారు. త్వరలో పనులకు శంకుస్థాపన చేస్తాను నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి అధికారికంగా తూము ఏర్పాటు చేయించి జమలాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తా అని తెలిపారు.ఎరుపాలెం మండలం మొత్తాన్ని సాగర్ మూడవ జోన్ నుంచి రెండవ జోన్ లోకి మార్చి మండలంలో ఎక్కడ సాగు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతా. రెండో జోన్లో మార్చేందుకు అవసరమైన సర్వేలు, మ్యాపులు, ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు.త్వరలోనే జీవో విడుదల అవుతుందన్నారు. ఇందుకుగాను బడ్జెట్లో అవసరమైన నిధులు కేటాయించాం." అని స్పష్టం చేశారు.ఎర్రుపాలెం మండలం మొత్తం రోడ్లు వేసి ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు వీలుగా రహదారులు నిర్మిస్తామని మండలం మొత్తం ఒక రింగ్ రోడ్డులా అభివృద్ధి చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. కట్టలేరు ఆధునికీకరనకు నిధులు మంజూరు చేశామన్నారు. మధిర నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి, ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. మీరిచ్చిన అవకాశంతో ఆర్థిక మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయగలిగానని తెలిపారు. నాకు మీరు వేసిన ఓటు విలువను పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, డిసిసిపి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు బండారు నరసింహారావు శీలం శ్రీనివాసరెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, తూల్లూరి కోటేశ్వరరావు రాయల నాగేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్ మల్లెల లక్ష్మణరావు వేమిరెడ్డి అనురాధ, పూర్ణచంద్రారెడ్డి, అంకసాల శ్రీనివాసరావు నన్నపనేని రామారావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, మూల్పూరి స్వప్న, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో 135 మందికి.. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





**వైరా, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైరా నియోజకవర్గంలో 35 మందికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. తద్వారా మొత్తం రూ.40 లక్షల మేరకు పేదలకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. తనవంతుగా వైరా నియోజకవర్గానికి తప్పక సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వి వెర్రి కూతలు.. మావి అభివృద్ధి బాటలు

- రైతు రుణమాఫీ సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- రైట్ ఛాయిస్- శీనన్న ఉచిత శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి




**ఖమ్మం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు.ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకాన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు. నిరుద్యోగుల భవితవ్యానికి భరోసా కల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 2016 నుంచి రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తనకు తెలుసని రాష్ట్ర రెవెన్యూ ముంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గతంలో నిరుద్యోగుల కోసం పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ను పెట్టగా కిరణ్ పర్యవేక్షణలో 300 మందికి ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రూప్ పరీక్షలు, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ నిర్వహించబోతుండడం ఆనందంగా ఉందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతుంటారని, అందరి బాగోగులు తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రొఫెసర్ చింతా గణేష్, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ ముండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భద్రకాళి, హారికా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, అగస్ట్ 21 (నిఘా న్యూస్):** జిల్లాలో రోడ్లు, భవనాలకు సంబంధించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు రోడ్లు, భవనాల శాఖ అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రోడ్లు మరియు భవనాలకు సంబంధించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లు, ఎంపీ లాండ్స్ ఫండ్స్, ఎన్ డి బి, నాబార్డ్, తుడ తదితర అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు వేగవంతం చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఇంకా పూర్తి కానీ పనులను పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ అండ్ బి అధికారి మధుసూదన్ రావు, డివిజన్ స్థాయి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిపై ఉన్న శ్రద్ధలో 10 శాతం సీమపై పెట్టండి

### టిడిపికి కాంగ్రెస్ నేతల విన్నపం




**తిరుపతి, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ప్రస్తుత ప్రభుత్వం ఏపీ రాజధాని అమరావతి పైన పెడుతున్న శ్రద్ధను కనీసం 10 శాతం రాయలసీమపై పెట్టి సీమను అభివృద్ధి చేయాలని, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ చైర్మన్ తులసి రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి తదితరులతో కలిసి తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న 9 ప్రధానమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం అమలు పరచాలన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ వస్తే సీమలో నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. వ్యవసాయ మోటార్లకు బిగించిన మీటర్లు తొలగించాలని, జీవో నెంబర్ 22 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిలిపివేసి ఉన్న తెలుగు గంగా,గాలేరు నగిరి, హంద్రీనీవా ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసి తాగునీరు అందించాలన్నారు. రాయలసీమను రాజధానిగా, సీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్నారు. వైయస్సార్ పాలనలో అనుకున్న కడప రాయచోటిల మీదుగా రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ తీసుకురావాలన్నారు. ఇలా నష్టపోయి ఉన్న రాయలసీమ ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.


## హాస్టల్ విద్యార్థుల సమస్యలకు పరిష్కారం

### పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి



**పలమనేరు, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకుఎటువంటి ఇబ్బందులు రానివ్వకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ బీసీ, ఎస్సీ వసతి గృహాల సలహా సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ వార్డెన్లను ప్రస్తుతం ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పన,మెరుగైన భోజన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ హాస్టల్లో ఖాళీలు ఉన్నాయో వాటిలో విద్యార్థులను భర్తీ చేయడానికి కృషి చేయాలన్నారు. వార్డన్లు స్పందిస్తూ చాలా చోట్ల పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో హాస్టల్స్ నడిపిస్తున్నామని చెప్పడంతో అందుకు ఎమ్మెల్యే ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఇకమీదట వసతి గృహాల్లో ఏ సమస్య వచ్చిన అధికారులు ఇబ్బంది పడకుండా తన దృష్టికి తేవాలని సూచించారు. ఇప్పటివరకు వసతి గృహాల్లో అమలు పరుస్తున్న మెనూను ప్రకారం విద్యార్థులకు అందించాలని, ఎక్కడ కూడా విద్యార్థులకు అధికారులు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు చేయొద్దండని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోజా, ఎంపీడీవో రాజేష్, ఎంఈఓ బాల సుందరం, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ జగ్గయ్య, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి తో పాటు నియోజకవర్గంలోని ఎస్సీ బీసీ హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## గోకవరంలో ప్రశాంతంగా భారత్ బంద్




**గోకవరం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన గోకవరంలో బస్సు కాంప్లెక్స్‌కు దలి వద్ద దేశవ్యాప్తంగా భారత్ బంద్ పిలుపుమేరకు బుధవారం ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలోఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సులు ప్రయాణించకుండ ఉదయంమూడుగంటలనుండిశాంతియుతంగా ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల ఎస్సీ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై ఇచ్చిన రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును నిరసిస్తూ గోకవరంలో ఉదయం మూడు గంటల నుండి ప్రశాంతంగా బందు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో వివిధ వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఎల్ఐసి కార్యాలయం సిబ్బందిని బందుకు సహకరించాలని కోరుతూ మూసి వేయించడం జరిగిందని తెలిపారు. గోకవరం మండలంలోని ఎస్సీ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ వద్దు- ఐకమత్యం ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎస్సీ నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని భారత బంద్ ను విజయవంతం చేశారు.

# దేవాలయ భూములకు హద్దులు నిర్ణయించండి

- దేవాలయం భూములను సర్వే చేయండి
- దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ
- ప్రజలు ప్రభుత్వానికి లిమధ్య వారధిగా అధికారులు పనిచేయాలి
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో అలసత్వం తగదనిపేర్కొన్నారు.అధికారులు బాద్యతాయుతంగా గ వ్యవహరించాల న్నారు. రెండు నెలలకోసారి సమీక్షా సమావేశాలు అభివృద్ధి పథకాల అమలుపై నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లాలో ఆరు గ్యారెంటీల అమలు, వివిధ శాఖల పని తీరుపై సమీక్ష నిర్భనించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖలకు సుపీరియాల్ పవర్స్ ఇచ్చిందన్నారు. ఆయా శాఖలలో అక్రమాల కు తావు లేకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అక్రమ మైనింగ్ పై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని అధికారులు బాద్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధులు త్రాగునీరు రుణమాఫీ నూతన రుణాల పంపిణీ చేనేత కార్మికుల సమస్యలు గృహ జ్యోతి పథకం ఆర్టిసి విద్యాశాఖ మున్సిపల్ ఎక్సైజ్ పంచాయతీరాజ్ మిషన్ భగీరథ దేవాదాయశాఖ వనమహోత్సవం, నిమ్జ్ భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం వచ్చి ఏడు మాసాలు అయ్యిందని, ఏడు మాసాల నుంచి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి అందించాలన్నారు. అధికారులు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు.





వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవాలయ భూములలో దేవాలయాల ఉపయోగపడే విధంగా అవసరమైన మొక్కలను పంపిణీ చేసి నాటించాలన్నారు దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు కాకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దేవాదాయ భూములను సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లే బాధ్యత అధికారులదిని పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అర్హులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఐడీసీ చైర్మన్ నిర్మాల రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మానిక్ రావు, సంజీవరెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న చెవిరెడ్డి

### ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి, అగస్ట్ 21 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధిని వేగవంతం చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట నాని అన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి పాలనలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచి న రెండు నెలలలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకునేందుకు అడ్డంకులు సృష్టించి, కుయుక్తులు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని ప్రజా సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందిస్తానని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో రహదారులు, స్వర్ణముఖిపై వంతెనల నిర్మాణం, సిసి రోడ్లు, మురుకినీటి కాలువల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సహకారంతో నిధులు మంజూరు చేసుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. టిడిపి విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. నా అభివృద్ధి ఆకాంక్షలు నమ్మి నా వెంట నడిచేందుకు ముందుకు వచ్చిన మాజీ సర్పంచ్ తోట చిరంజీవి రెడ్డి, వార్డ్ మెంబర్ ముదిరాజ్ చంద్రాలకు, గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ ఈశ్వర్ రెడ్డి, అవిలాల సుధాకర్, కృష్ణమూర్తి రెడ్డి, శ్రీనివాసులు శ్రీధర్ నాయుడు,లక్ష్మీ ప్రసాద్,చెరుకుల పరంధామ యాదవ్, కుమార్ స్వామి, శ్యాం బాబు ఢిల్లీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జన గణనకు కేంద్రం సిద్ధం..?

- వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం
- 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యం..!

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్):** దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడిరది. అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి. సెప్టెంబర్లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడిరచాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియ కోసం ఈసారి బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021%-%2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇక గత ఏడాది ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. 1950లో ఐరాస జనాభా సమాచారాన్ని వెల్లడిరచడం మొదలుపెట్టిన తర్వాత ప్రపంచ జనాభా జాబితాలో భారత్ తొలిసారిగా ప్రథమ స్థానంలో నిలిచింది.

# క్రీడాల ద్వారా మానసిక ఉల్లాసం

- గ్రామాల నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి
- విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల

**గోకవరం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. వేదం బ్యాట్మెంటన్ అకాడమీ ఆధ్వర్యంలో గోకవరంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం రోడ్డు లో ఈనెల 16వ తేదీ నుంచి 18 వరకు మూడు రోజులు పాటు చిన్నారుల బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విన్నర్స్, రన్నర్స్ విజేతలుగా నిలిచిన చిన్నారులు, క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు హాజరై, విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరం మండలం నుంచి జాతీయ స్థాయి క్రీడాలలో పాల్గొన్నే సత్తా ఉన్న క్రీడాలను తయారు చేయడమే నా ధ్యేయమని, క్రీడాకారులు ప్రతిభను వెలికి తీయడానికి టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఒక బ్యాట్మెంటనే



కాకుండా అట్లాటిక్స్, రన్నింగ్, లాంగ్ జంప్, వాలీబాల్, క్రికెట్, చేస్, తదితర క్రీడలను కూడా ప్రోత్సహిస్తే వాటిలో ప్రతిభ ఉన్నవారు వెలుగులోకి వస్తారని అన్నారు. ఈ క్రీడలు మానసిక వికాసానికి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు దోహదపడతాయన్నారు. ముఖ్యంగా బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనటం గర్వించ తగ్గ విషయం అన్నారు. ఈ బ్యాట్మెంటన్ పోటీల్లో ఓడిపోయిన వారు బాధపడవద్దని, ఓటమి నుంచే పోరాట ప్రటిమా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఓటమి విజయానికి నాంది అని, ఎప్పుడు గెలుపునే కోరుకునేవాడు జీవితంలో మన శాంతిగా ఉండలేడని, గెలుపు, ఓటమిని ఒకే స్ఫూర్తితో తీసుకున్నవారే జీవితంలో ముందుకు సాగుతారని తెలిపారు. ఈ పోటీల్లో ఎంతో కష్టపడి గెలుపొందిన ఆడపిల్లలకు ప్రత్యేకించి వారికి స్వయంగా బహుమతులను



అందజేస్తానని తెలిపారు. బ్యాడ్మింటనే కాకుండా అన్ని రంగాల్లోనూ కూడా రాణించాలని ఆకాంక్షించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థ తరుపున స్పోర్ట్స్ సంబంధించి అకాడమీ ఏర్పాటు చేసి చిన్నపిల్లలందరినీ ప్రోత్సహిస్తానని అన్నారు. అలాగే ఎడ్యుకేషన్లో కూడా రాణించే ప్రతిభావంతులకు అన్ని విధాల ప్రోత్సహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాకులు బాగోతుల వరప్రసాద్, గేదెల కరుణ్ కుమార్, గొర్రెల సంతోష్ కుమార్ విశ్వహింద ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రాజ్ శర్మ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ ధర్నా



**పలమనేరు, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అండదండలతో సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం పెద్దపంజాణి మండలం మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మొదట నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మంజునాథ్, తిప్పన్నా, తిరువలప్ప మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలు లేకుండా స్పష్టంగా పొందుపరిచిన అంశాలను బిజెపి ప్రభుత్వంలో కొనసాగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ బలవంతంగా రాజ్యాంగంపై రాజకీయ ప్రతాపం ప్రదర్శించి మాల మాదిగలను విడగొట్టాలని దుర్మార్గానికి పూనుకున్నారని విమర్శించారు. బిజెపి ప్రారంభం నుండి మనువాదం ద్వారా ఎస్సీలపై విచ్చలవిడిగా దాడులు హత్యలు చేయించి ఆఖరకు విభజించు పాలించు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మెజార్టీ ప్రజల నిర్ణయం తీసుకోకుండా ప్రధాని మోడీ సొంత నిర్ణయం ప్రకారం చట్టాలను ముందుకు తీసుకురావాలనుకుంటే పెద్ద ఎత్తున అడ్డుకొని బుద్ధి చెప్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా రాజ్యాంగం ప్రకారమే ఎంపికైన విషయాన్ని గుర్తుపెట్టుకుని నడుచుకోవాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన స్వలాభాల కోసం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎస్సీ వర్గీకరణ విషయంలో ముందడుగు వేయకుండా ఆదేశాలు ఇవ్వాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా మాలలు ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిరత్నం, రెడ్డప్ప రంగప్ప, శివన్న, వెంకటేష్, కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలు బోధించాలి

### ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి



**ఉప్పల్, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన ఏర్పరుచుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి సూచించారు. బుధవారం రామంతపూర్ చైతన్య స్కూల్ లో 9,10వ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచు కోవాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటు తనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆధుని కతతోపాటు సైబర్ క్రైంలు, మోసాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ. సూర్య నాయక్, ఎస్సై ఉదయ భాస్కర్ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్యాచారంపై ఉద్యోగ సంఘాల నిరసన





- పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజా నిరసనకు సంఘీభావం

**శ్రీకాకుళం, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** బెంగాల్ కోల్కతాలో అత్యాచారానికి గురై ప్రాణాన్ని కోల్పోయిన జూనియర్ డాక్టర్ హత్యకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జన విజ్ఞాన వేదిక, బ్యాంకు ఉద్యోగుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని డైమండ్ పార్క్ నుండి ఏడు రోడ్ల జంక్షన్ వరకు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఏడు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారం నిర్మించారు.అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి ధనలక్ష్మి నాయకత్వంలో నిరసన ప్రదర్శన జరిగింది.ధనలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వాలు కఠిన శిక్షలు విధించాలన్నారు. నిరసన ప్రదర్శన ప్రారంభం డైమండ్ పార్క్ వద్ద జరుగగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నిరసన ప్రదర్శనను సందర్శించి సంఘీభావం తెలిపారు.మహిళలపై లైంగిక దాడులు, హత్యాచారాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.శ్రీకాకుళం ఉప విద్యాశాఖ అధికారిని ఆర్ విజయకుమారి నిరసనను ఉద్దేశించి సంఘీభావం తెలుపుతూ అత్యాచారాన్ని తీవ్రంగా ఖండించారు.యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎం వాగ్దేవి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రిగా, హోం మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న మహిళా నాయకురాలు మమతా బెనర్జీ సొంత రాష్ట్రంలో ఇటువంటి దురాగతాలు జరగడాన్ని తీవ్రంగా ఖండించారు.బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకురాలు కరుణకుమారి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులను నివారించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ సంఘం నాయకురాలు అమరవాణి మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ మణిపూర్, కోల్కత్తా డాక్టర్ లాంటి మహిళలపై లైంగిక దాడుల సంఘటనలు నిత్యం సమాజంలో జరుగుతున్నాయని, మహిళా ఉద్యమాల ద్వారా వీటిని పునరావృతం కాకుండా చేయాలని పిలుపునిచ్చారు.యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ మహిళా భద్రత ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు మాట్లాడుతూ మహిళ లకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు విఫలమైనట్టు తెలిపారు.బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల సమస్యపై సమాజం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి స్వర్ణకుమారి పూర్వ జిల్లా కార్యదర్శి పి.వసుంధర, కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, పూర్వ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు, జిల్లా కార్యదర్శిలు పి.సూర్య ప్రకాష్, గొంటి సురేష్ పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి మేలు చేస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్లు




**లక్షెట్టిపేట, ఆగష్టు 20 (నిఘా న్యూస్):** పర్యావరణానికి ఎంతో మేలు చేసే ఎలక్ట్రిక్ స్కూటర్ల ప్రారంభోత్సవంను స్థానిక కళాంజలి బజాజ్ షోరూమ్ లో మంగళవారం బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడికొప్పుల కిరణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతగానో మేలు చేస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు మార్కెట్ అధిపత్యాన్ని కొనసాగిస్తాయని ఆయన వివరించారు. అంతేకాకుండా ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తాయని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించడానికి ఈ వాహనాలు ఎంతగానో దోహదపడుతా యన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను లక్షెట్టిపేట్ మండల ప్రజలకు కళాంజలి షో రూమ్ వాళ్ళు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయన్నారు. అనంతరం షోరూమ్ యజమాని శ్రీనివాస్ మాట్లాడుతూ బజాజ్ కంపెనీ పై విశ్వాసాన్ని వినియోగదారులు మర్చిపోలేరని తెలిపారు. అర్హులైన కస్టమర్స్ కు నిబంధనల మేరకు వాహనాల కొనుగోలులో ఫైనాన్స్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవంలో షో రూమ్ మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ప్రతిష్ట మళ్లీ నిలబెడదాం



- ప్రజల భద్రతకు భరోసా ఇద్దాం
- హోం శాఖ రివ్యూలో నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, ఆగస్ట్ 21 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే, అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని పూర్తిస్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలుసచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83శాతం, సైబర్ నేరాలు 134.43శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88శాతం పెరిగాయని వెల్లడిరచారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరికరాల ఏఎంసీకి దిక్కులేదు. కాలం చెల్లిన వాహనాలుపోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు.

బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకాండా పోయాయని... వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధులు విడుదలకు సీఎం అంగీకారం అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండిరగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండిరగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను కక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ, పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించక పోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళల పై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్‌ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు. రాష్ట్రంలో, గంజాయి డ్రగ్స్ అనే మాట వినిపించకూడదని అన్నారు. గంజాయి లేని రాష్ట్రం కోసం ఉత్పత్తి, సరఫరా, వాడకం మధ్య ఉన్న చైన్ తెంచడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు చేద్దామని. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని సీఎం అన్నారు. గంజాయి విషయంలో ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరముందని సీఎం అన్నారు. నేరాల విచారణ విషయంలో అసలత్వాన్ని, ఆలస్యాన్ని సహించేది లేదని నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు ఎందుకు వెళ్లడం లేదని సీఎం ప్రశ్నించారు. ఇకపై ఈ పరిస్థితి మారాలన్నారు. నేరం జరిగిన చోట వేగంగా పోలీసులు స్పందిచకపోతే... తానే స్వయంగా కొన్ని ఘటనలకు వెళ్లి విచారణను పర్యవేక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. సైబర్ క్రైంను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ పెట్టాలని సిఎం అన్నారు. ఇన్వెస్టిగేషన్ చార్జీల కింద కొంత మెత్తం విచారణ అధకారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారభించారని ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సీఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఏపి పోలీసు అకాడవిరీ, ఏపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సెంటర్, ఎపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నీధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం అదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సీఎం ఆదేశించారు. వాహనాల ఫిట్ నెస్ విషయంలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ విషయంలో వాహనదారులను వేధించినట్లు కాకుండాప్రజల రక్షణ కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అయ్యేవారిని వదిలిపెట్టవద్దని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా ఉండాలని సీఎం అధికారులకు దిశానిర్ధేశర చేశారు. విపత్తు నిర్వహణ శాఖనూ నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం విపత్తు నిర్వహణ సంస్థ కు తన వాటాగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 25 శాతం నిధులు ఇవ్వక పోగా కేంద్ర నుంచి వచ్చిన నిధులనూ డైవర్ట్ చేశారని అధికారులు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది ఒక రకంగా నేరం అని ఆయన వ్యాఖ్యానించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు పడే సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేసే వ్యవస్థ పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. నాటి తెలుగు దేశం హయాంలో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో కేంద్రానికి నివేదికలు ఇవ్వాలని,%జ%తద్వారా కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ప్రజలకు సాయం చెయ్యవచ్చని సీఎం అన్నారు.



## కన్నయ్య నాయుడును సన్మానించిన చంద్రబాబు

**అమరావతి ఆగస్ట్ 21(నిఘా న్యూస్):** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్య నాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అందించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుంగభద్ర జలాశయ 19వ గేటు కొట్టుక పోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరారు. పరిస్థితిని గాడిన పెట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్ గేటు విజయ వంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీల నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. ప్రాజెక్టులో నీరు ఉండగానే స్టాప్ లాక్ గేటు అమర్చి నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సెజ్ ప్రమాదంలో పెరుగుతున్న మృతులు

### 16కి చేరిన మృతుల సంఖ్య

**అనకాపల్లి,ఆగస్ట్21(నిఘా న్యూస్):**రాంబిల్లి మండలం అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో రియాక్టర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య 16కి చేరింది. పేలుడు ధాటికి గోడతోపాటు మొదటి అంతస్తు స్లాబ్ కూలడంతో శిథిలాల కింద చాలామంది నలిగిపోయారు. దీంతో శిథిలాల కింద మరికొన్ని మృతదేహాలు ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మృతులను హారిక, మోహన్, చిన్నారావు, రాజశేఖర్, మహేశ్, సన్యాసి నాయుడు, రామిరెడ్డి, పార్థసారథి, గణెళిశ్, ప్రశాంత్, నారాయణగా గుర్తించారు. ఈ ఘటనలో 50మందికిపైగా గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రియాక్టర్ పేలింది. భారీ పేలుడు కారణంగా మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి పలువురు కార్మికుల మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గాయపడిన వారిలో ఐదుగురు 60శాతానికి పైగా కాలిన గాయాలతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 300 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అవసరమైతే ఎయిర్ అంబులెన్స్ ద్వారా వైజాగ్ లేదా హైదరాబాద్‌కు క్షతగాత్రులను తరలించాలని సూచించారు. కాగా, గురువారం నాడు చంద్రబాబు అచ్యుతాపురం వెళ్లి క్షతగాత్రులను పరామర్శించనున్నారు. ప్రమాదం జరిగిన సెజ్‌ను కూడా ఆయన పరిశీలించనున్నారు.


## వైకాపా హయాంలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శ

**నెల్లూరు,ఆగస్ట్21(నిఘా న్యూస్):** వైకాపా హయాంలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పనులు చేయకుండా నిలిపేశారన్నారు. నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి, తెదేపా నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరిగేషన్‌పై మాజీ సీఎం జగన్‌కు చిత్తశుద్ధి, అవగాహన లేదని మండిపడ్డారు. వైకాపా పాలనలో రైతులు నాశనమయ్యారన్నారు. ‘సోమశిల ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొస్తాం. దెబ్బతిన్న కాంక్రీట్ పనులు వచ్చే సీజన్‌కు పూర్తి చేసేలా ప్రణాళిక రచిస్తున్నాం. రాళ్లపాడు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం వరదల్లో సోమశిల జలాశయం దెబ్బతిన్నా జగన్ ప్రభుత్వం పటించుకోలేదు. రైతుల ఆందోళనను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకస్మికంగా వచ్చి రైతులతో ప్రజావేదిక నిర్వహించారు. జగన్‌లా పోలీసు బలగాలు లేవు, తెరలు మాటున రాలేదు, ఒక్క చెట్టునూ తొలగించలేదు.

## తిరుమలలో నీటిని పొదుపుగా వాడండి

### తిరుమలలో ప్రస్తుతం నీరు 130 రోజులకు మాత్రమే ఉంది




**తిరుమల, ఆగస్టు 21 (నిఘా న్యూస్):** ఇప్పటి వరకు కురిసిన తక్కువ వర్షపాతం కారణంగా తిరుమలలోని స్థానికులు, యాత్రికుల నీటి అవసరాలను తీర్చడానికి, తిరుమలలోని ఐదు ప్రధాన డ్యామ్‌లలో లభ్యమయ్యే నీరు రాబోయే 120-130 రోజుల అవసరాలకు మాత్రమే సరిపోతుందని టీటీడీ పేర్కొనింది. ఈ మేరకు బుధవారం తిరుమలలో పత్రికా ప్రకటనను విడుదల చేసింది. తిరుమలలో ప్రతిరోజూ దాదాపు 43 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగిస్తున్నారు. అందులో 18 లక్షల గాలన్లు తిరుమల డ్యామ్‌ల నుండి మిగిలిన నీరు తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి సేకరించబడుతుంది. తిరుమలలోని గోగర్భం, ఆకాశ గంగ, పాపవినాశనం, కుమారధార, పసుపుధార డ్యామ్‌ల మొత్తం నిల్వ సామర్థ్యం 14,304 లక్షల గ్యాలన్లు కాగా, ప్రస్తుతం తిరుమలలో కేవలం 5,800 లక్షల గ్యాలన్ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అక్టోబరు 4 నుంచి 12 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలను సందర్శించే వేలాది మంది భక్తుల ప్రయోజనాల దృష్ట్యా, నీటి వృథాను అరికట్టాలని, అలాగే నీటి వినియోగాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు తీసుకోవాలని టిటిడి నిర్ణయించి భక్తులతో పాటు స్థానికులకు విజ్ఞప్తి చేస్తోంది. ఈ మేరకు భక్తులు స్థానికులు నీటిని అనవసరంగా వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## మహిళల సామాజిక భద్రతకు కృషి

### డ్రగ్స్ వల్లనే మహిళలపై అఘాయిత్యాలు

### మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్21(నిఘా న్యూస్):** మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బ్జడెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ‘అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం‘ అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు. టీసేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ యాప్‌ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయన్నారు. టీసేఫ్ యాప్‌కు మరింత ప్రచారం కల్పిస్తామన్నారు. ఆటోలు, క్యాబుల్లో టీ సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తామన్నారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

## అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చవేతలే

### కెటిఆర్ ఫామ్‌హౌజ్ కూల్చడం ఖాయం

### మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్ట్21(నిఘా న్యూస్):** అక్రమ నిర్మాణాలు కెటిఆర్ లేదా ఇతర ప్రముఖులు కలిగి ఉన్నా కూల్చివేయడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎంకు అసలు ఫామ్ హౌస్ ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా అధికారులు కూల్చివేస్తారని మంత్రి హెచ్చరించారు. సినిమా యాక్టర్ల బిల్డింగులు అక్రమంగా నిర్మించినట్లు తేలితే వాటిని కూడా వదిలే ప్రసక్తే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇకపై కేటీఆర్, హరీశ్‌ను బీజేపీ లీడర్లనే పిలవాలంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు తెలుసంటూ మంత్రి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆయన హితవుపలికారు. కేటీఆర్ యువకుడని ఆయనకు ఏమైనా అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఆయణ్ని చూస్తేనే జాలి వేస్తోందంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేళ్లల్లో ఒక్కసారి కూడా అంబేద్కర్‌కి దండ వేయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కలిస్తేనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ లాగా తాము దొంగ దీక్షలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దేశం కోసం మాంసపు ముద్దయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెడితే తప్పేంటని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటును బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. వాజ్‌పేయీ విగ్రహం పెడితే మంచిదేనని, మంచి స్థలం దొరికితే ఆయన విగ్రహాన్నీ పెడతామన్నారు. ఇక కేటీఆర్ తన జీవితంలో సర్పంచ్ కూడా కాలేరని విమర్శించారు. గురువారం రోజున బీఆర్ఎస్ నిర్వహించే ధర్నాకు కనీసం వెయ్యి మంది రారంటూ మంత్రి ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## రెండు లక్షల రుణమాఫీ అమలు చేశాం

- అందని వారు అధికారులను సంప్రదించాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**ఖమ్మం, ఆగస్ట్ 21(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన విూడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ ముసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే వాటిని సరిదిద్దే పక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి‘అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభోత్సవం

### పర్యాటకంగా నేలకొండపల్లి అభివృద్ధి: మంత్రి

**ఖమ్మం, ఆగస్ట్21 (నిఘా న్యూస్):** నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు భక్త రామదాసు గురించి తెలియజేయాలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని..ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామ చంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని... అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 21 (నిఘా న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి నేటి గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు రాత్రి హస్తినకు వెళ్లనున్న ఆయన ఏఐసీసీ పెద్దలతో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్ష మార్పు అంశాన్ని ఫైనలైజ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఉత్తమ ర్యాంక్ సాధించిన ఆర్.బి.ఐ గవర్నర్

### అభినందించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, ఆగస్ట్ 21(నిఘా న్యూస్): ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారీ ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్ ÷నాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడిరచింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ? రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ ధామ్‌సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

## బోయినపల్లి టు మేడ్చల్... వేయి కోట్లతో ఆరు లైన్ల రహదారి

### విస్తరణ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ గౌతమ్ సమీక్ష



మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 21 (నిఘా న్యూస్): జాతీయ రహదారి ఎన్ హెచ్44 రోడ్డు విస్తీర్ణంలో భాగంగా బోయిన్ పల్లి నుండి మేడ్చెల్ వరకు వెయి కోట్లతో ఆరు లైన్ల రోడ్డు విస్తీర్ణం పనులలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు సహాకరించి, నిర్మాణ పనులు పూర్తయేల చూడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తీర్ణంలో ఎదురవుతున్న సమస్యల గురించి ప్రాజెక్టు డైరెక్టరును అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తీర్ణంలో గల ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుమతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారికి సూచనలు చేసారు. అండర్ పాస్ స్లిప్ రోడ్ పనులు, విద్యుత్ టవర్స్, డ్రైన్ పైప్ లైన్ పనులకు ఆటంకం కలుగకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తొందరగా క్లియరెన్స్ కు చర్యలు తీసుకోవాల్సిందిగా మ్యుటేషన్ చెల్లింపు జరిగిన స్థలాలు అప్పగించుటకై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌హెచ్‌ఎఐ, ఆర్డీఓలు ఉపేందర్, శ్యాంప్రకాష్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### న్యాయవ్యవస్థను.. నిర్వీర్యం చేస్తున్న

# కొత్త క్రిమినల్ చట్టాలు




శ్రీకాకుళం, ఆగస్టు21 (నిఘా న్యూస్): ఆల్ ఇండియా లాయర్సు యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయసంహిత 2023 బి.ఎన్.ఎస్., భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 బి.ఎన్.ఎస్.ఎస్., భారతీయ సాక్ష్య అధినియం 2023బి.ఎస్.ఏ. మూడు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశావ్యాప్తంగా జరుగుతున్నా నిరసన కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళంలో ధర్నాను నిర్వహించినట్లు జిల్లా కమిటీ అధ్యక్షులు డి.రమణా రావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నానుద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది ఎం.అప్పారావు మాట్లాడుతూ వలస పాలకులు తెచ్చిన చట్టాలు మార్చాలని ఆధునిక టెక్నాలజీ అంది పుచ్చుకోవాలని కొత్త చట్టాలు తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు.

వాస్తవిక ఈ చట్టాలు పౌర హక్కులు వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ బ్రిటిష్ వారికంటే ప్రమాదకరమైన విధి -విధానాలు ఈ చట్టంలో రూపొందించారాని అన్నారు. ఒకవైపు నిన్న మొన్ననే రాజద్రోహ సెక్షన్ 124ఏ ఐపిసి సుప్రీమ్ కోర్టు రద్దు పరిచితే, మేము స్వచ్ఛమైన ప్రజాస్వామ్యవాదులమని పార్లమెంట్ దీనిని రద్దు చేస్తుందని బికారాలు పలికిందని అన్నారు. కేంద్రప్రభుత్వం అంతకన్నా ప్రమాదకరమైన దేశద్రోహం పేరుతో బి.ఎన్.ఎస్.ఎస్. 2023లో సెక్షన్ 111.112, 113 లను రూపొందించారు. అంతే కాకా పోలీసులకు విశేషమైన అధికారం కల్పిస్తూ న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసే విదంగా మార్పులు చేసారు.ఏత వాత భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తి స్వేచ్ఛా వాక్ స్వాతంత్ర్యన్ని హరించే జీవించే హక్కులను అనిశ్చితికి గురించేసిందని ఆరోపించారు. ఇందులో జతపరిచిన కరపత్రం పూర్తి వివరాలను వివరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డి.ఈశ్వర్ రావు, పి.లక్ష్మి పతి న్యాయవాదులు ఐ.ఏ.ఎల్. నాయకులు కూన అన్నం నాయుడు కృష్ణ ప్రసాద్ చింతపల్లి సూర్య, శ్రీదేవి పాణిగ్రహహి, బొడ్డేపల్లి మోహన రావు, ఎస్.విజయలక్ష్మీ, వై.చలపతి రావు, ఇంద్ర, నాగమోహన్, మరో యాభై మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాలపై... పోలీసుల సమన్వయ సమావేశం





రాచకొండ సీపీ సుధీర్ బాబు

మల్కాజిగిరి, ఆగస్టు 21 (నిఘా న్యూస్): కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై మల్కాజిగిరి నెరేడ్ మెట్ రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో బుధ వారం సీపీ సుదీర్ బాబు అధికారులు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు. భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు కమిషనర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. సోషల్ మీడియా తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామని, తప్పుడు వదంతులు వ్యాప్తిచేసే వారిమీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు.

ఈ సమావేశంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ డిసిపి ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్బి కరుణాకర్, డిసిపి క్రైం అరవింద్ బాబు, ఎస్వోటీ డిసిపిలు రమణ రెడ్డి, మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో... భూములు కోల్పోయినోళ్లకు పరిహారం చెల్లించండి

- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన యజమానులు
- వెంటనే చెల్లించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఫోన్ చేసిన సలహాదారు



ఉప్పల్, ఆగస్టు 21(నిఘా న్యూస్): ఉప్పల్ ప్రధాన రహదారి విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన వారికి పూర్తి స్థాయి పరిహారం చెల్లించాలని పలువురు యజమానులు కోరారు. గత ప్రభుత్వం పరిహారం చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి అభివృద్ధి, విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన యజమానులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఇంఛార్జి వేం నరేందర్‌రెడ్డిని కలిసి పరిహారం గురించి వివరించారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధికి స్వచ్ఛందంగా భూములను ఇచ్చినట్టుగా తెలిపారు. ఆ సమయంలో జీహెచ్‌ఎంసీ పరిహారం గజానికి కేవలం రూ.50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. ఆ తర్వాత మిగతా యజమానులకు ఇదే జీహెచ్‌ఎంసీ గజానికి రూ.65వేల చొప్పున ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకే రకమైన ఆస్తులకు రెండు రకాల పరిహారం చెల్లించడంతో తాము తీవ్రంగా నష్ట పోయామన్నారు. తమకు కూడా గజానికి రూ.65వేల చొప్పున పరిహారం చెల్లించేలా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ఆదేశించాలని కోరారు. వెంటనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలికి వేం నరేందర్‌రెడ్డి ఫోన్ చేసి వెంటనే పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భూ యజమానులు తెలుగుదేశం నాయకులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, పూజల ప్రభాకర్, తిక్క ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



## భీమలింగం బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్

వలిగొండ, ఆగస్టు 21(నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామ సమీపంలో గల భీమలింగం బ్రిడ్జిని బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతు.కే జెండగే పరిశీలించారు. అధిక వర్షాల వలన ప్రయాణికులకు ఇబ్బంది జరగకుండా భారీ గేట్లు పెట్టి రాకపోకలు బంద్ చేయవలసినదిగా అధికారులను ఆదేశించారు. భీమ లింగం కత్వ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎవరు కూడా చేపలు పట్టడానికి వెళ్లకుండా చూడవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి ఆర్.ఐ కరుణాకర్ రెడ్డి నీటిపారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి శాసనమండలి ప్రతిపక్ష నేతగా బొత్స



విశాఖపట్నం, ఆగస్టు 21 (నిఘా న్యూస్): ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా వైసిపి నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎన్నిక కానున్నారు.వైసిపి ఫ్లోర్ లీడర్‌గా ఉన్న లేళ్ల అప్పిరెడ్డి రాజీనామా చేశారు. ఆ స్థానంలో వైసిపి అధిష్టానం బొత్సను నియమించింది. దీనిపై అధికార ప్రకటన వెలువడనుంది.

## వేములవాడలో మెగా జాబ్ మేళా

### నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు 21(నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త. ప్రముఖ కంపెనీల యందు ఉద్యోగాలు కల్పించేందుకు ఆగస్టు 25 తేదీన డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ రాజన్న సిరిసిల్ల అద్వర్యంలో వేములవాడలోని మహా లింగేశ్వర గార్డెన్ నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎస్ ఎస్ సి/ ఇంటర్/ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు నెలకు రూపాయలు 12వేల నుండి 40వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించిన అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో వేములవాడ మహా లింగేశ్వర గార్డెన్ నందు 25వ తేదీన జరుగు మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కావాల్సిందిగా ప్రభుత్వ విప్ కోరారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్.నెం.9963357250, 9885346768 డిఈఈ సిరిసిల్ల.

# కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారు

- బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు కార్యాచరణ
- పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ




ఖమ్మం, ఆగస్టు 21(నిఘా న్యూస్): పాలకుల పోకడలు అనుసరిస్తున్న విధానాల నేపధ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టు వ్యతిరేకులు సైతం కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తిస్తున్నారని బాధితుడు, పేద, మధ్యతరగతి ప్రజలు కమ్యూనిస్టుల బలోపేతాన్ని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా సమితి నిర్మాణ కౌన్సిల్ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవనంలో జరిగింది.సమావేశానికి ముందు అరుణ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. బి.జి. క్లైమెంట్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ దేశ చరిత్రలో వందేళ్ళు ఉన్న పార్టీగా కమ్యూనిస్టు పార్టీ కీర్తి గడించందని, బలమైన లక్ష్యంతో ప్రజల పక్షాన పనిచేయబట్టే ఇన్నేళ్ల మనుగడ సాధ్యమందన్నారు.ప్రజలే కేంద్రంగా సిద్ధాంతం ఆవిర్భవించిందని సోషలిజానికి మరో ప్రత్యామ్నాయం లేదని సాంబశివరావు తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా ఒక బలమైన రాజకీ శక్తిగా రూపు దిద్దుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నట్లు సాంబశివరావు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని బలమున్న ప్రతీ చోట పోటీ చేయాలని ఆయన సూచించారు. అవగాహన, పొత్తును స్వాగతిస్తూనే పార్టీ పోటీచేసే స్థానాల సంఖ్యను పెంచుకోవాలని ఆయన సూచించారు. కేంద్రంలో బీజేపీ ప్రధాన సమస్యలపై వెనుకడుగు వేస్తున్నదని ఇప్పటికీ బీజేపీ అనుబంధ సంస్థలు ఉన్మాద వాదాన్ని వీడటం లేదని సాంబశివరావు తెలిపారు. ఉన్మాదాన్ని రెచ్చకొట్టడం ద్వారా రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నదన్నారు. దేశ వ్యాపితంగా మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరడటం శోచనీయమని, దాడులు,అత్యాచారాల నిరోధానికి కఠిన చట్టాలను అమలు చేయాలని త్వరిగతగతిన న్యాయం జరిగేందుకు పాష్టట్రాక్ కోర్టుల సంఖ్య పెంచాలని కోరారు.రాష్ట్రంలో రుణమాఫీ సహా కాంగ్రెస్ పార్టీ హామీలకు సంబంధించి ప్రజల్లో కొంత నిరాశ చోటు చేసుకున్నదని ఆయన తెలిపారు. ముఖ్యంగా రుణమాఫీ విషయంలో కేబనెట్ సభ్యుల నుంచే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయని, రుణమాఫీ నూటికి నూరు శాతం అమలు కాకపోవడానికి కారాణాలను అన్వేషించి పరిష్కార మార్గం చూపాలన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com